# ఎలగందల్ టైమ్స్

సంపుటి: 02
సంచిక: 221

ప్రతి అక్షరం ప్రజల కోసం..

తెలుగు దినపత్రిక | కరీంనగర్ | బుధవారం 05 ఫిబ్రవరి 2025 | పేజీలు 7


## ఇండిపెండెంట్‌గానే..

- బీఆర్ఎస్ ఆహ్వానానికి దూరం
- 7న నామినేషన్ దాఖలు
- భారీ జనసమీకరణకు హరికృష్ణకు కసరత్తు

రెండు రోజులుగా రాజకీయాల్లో కలకలం రేపిన కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి ప్రసన్న హరికృష్ణ గౌడ్ మంగళవారం ఉత్కంఠకు తెర దించారు. ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ నుంచి వచ్చిన ఆహ్వానాన్ని తిరస్కరించారు. అన్ని వర్గాల సన్నిహితుల నుంచి అభిప్రాయాల మేరకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇండిపెండెంట్ గానే బరిలో నిలువాలనే నిర్ణయానికి వచ్చారు. ఈ మేరకు తన అనుచరగణానికి ప్రసన్న హరికృష్ణ స్పష్టతనిచ్చారు. ఈ నెల 7న ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయడానికి రంగం సిద్ధం చేసుకుంటున్నారు.




7




# రుద్ర తాండవం

కులగణనలో కీ రోల్ | పార్టీకి, ప్రభుత్వానికి మధ్య సమన్వయం

సర్వే సక్సెస్ లో పార్టీ శ్రేణులకు బాధ్యతలు | అధికారులకు నిరంతర సూచనలు

వేలాది సమస్యలు పరిష్కారం | అసెంబ్లీలో సర్వేను ప్రవేశపెట్టిన సీఎం రేవంత్ రెడ్డి

వరంగల్ జిల్లా ఎనుమాముల సమీపంలో 500 కుటుంబాలకు ఇంటినెంబర్లు లేవనే కారణంతో కులగణన సర్వేకు దూరంగా ఉండిపోయారు. వెంటనే అక్కడి డిప్యూటీ కమిషనర్ తో మాట్లాడి వారందరినీ సర్వేలో పాల్గొనేలా చొరవ చూపారు. అదిలాబాద్, హైదరాబాద్, మెదక్, జగిత్యాల జిల్లాల నుంచి వచ్చిన సమస్యలను వెనువెంటనే స్పందిస్తూ వాటి పరిష్కారానికి చొరవ చూపారు. కేవలం మూడు వారాల్లోనే ఆరు వేలకు పైగా సర్వే సందర్భంగా తలెత్తిన సమస్యలను పరిష్కరించడంలో కీలక పాత్ర పోషించారు ఏఐసీసీ ఓబీసీ కో ఆర్డినేటర్ రుద్ర సంతోష్ కుమార్. కులగణన అంశంపై బీఆర్ఎస్, బీజేపీ విమర్శలను తిప్పికొట్టేలా సోషల్ మీడియా టీంను అప్రమత్తం చేయడంలోనూ రుద్ర సంతోష్ కుమార్ చురుకుగా వ్యవహరించారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రతిష్టాత్మకంగా భావించిన కులగణనను రాష్ట్రంలో విజయవంతం కావడంలో రుద్ర సంతోష్ ప్రత్యేక పాత్ర పోషించారనడంలో సందేహం లేదు. దశాబ్దం తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కులగణనకు శ్రీకారం చుట్టగా.. పార్టీకి.. ప్రభుత్వానికి మధ్య సమన్వయపరిచే బాధ్యతలను రుద్ర సంతోష్ కు అప్పగించారు. తనకు అప్పగించిన బాధ్యతలను దిగ్విజయవంతంగా పూర్తి చేసిన ఆ నేత ఎవరో కాదు.. మన జిల్లాకు చెందిన రుద్ర సంతోష్ కుమార్...ప్రస్తుతం ఏఐసీసీ ఓబీసీ జాతీయ కో ఆర్డినేటర్ గా వ్యవహరిస్తున్నారు.

- కరీంనగర్, ఎలగందల్ టైమ్స్

2









# రుద్ర తాండవం

- కులగణనలో కీ రోల్
- పార్టీకి, ప్రభుత్వానికి మధ్య సమన్వయం
- సర్వే సక్సెస్ లో పార్టీ శ్రేణులకు బాధ్యతలు
- అధికారులకు నిరంతర సూచనలు
- వేలాది సమస్యలు పరిష్కారం
- అసెంబ్లీలో సర్వేను ప్రవేశపెట్టిన సీఎం రేవంత్ రెడ్డి

**(కరీంనగర్, ఎలగందల్ టైమ్స్)**

**వరంగల్ జిల్లా ఎనుమాముల సమీపంలో 500 కుటుంబాలకు ఇంటినెంబర్లు లేవనే కారణంతో కులగణన సర్వేకు దూరంగా ఉండిపోయారు. వెంటనే అక్కడి డిప్యూటీ కమిషనర్ తో మాట్లాడి వారందరినీ సర్వేలో పాల్గొనేలా చొరవ చూపారు. అదిలాబాద్, హైదరాబాద్, మెదక్, జగిత్యాల జిల్లాల నుంచి వచ్చిన సమస్యలను వెనువెంటనే స్పందిస్తూ వాటి పరిష్కారానికి చొరవ చూపారు. కేవలం మూడు వారాల్లోనే ఆరు వేలకు పైగా సర్వే సందర్భంగా తలెత్తిన సమస్యలను పరిష్కరించడంలో కీలక పాత్ర పోషించారు ఏఐసీసీ ఓబీసీ కో ఆర్డినేటర్ రుద్ర సంతోష్ కుమార్. కులగణన అంశంపై బీఆర్ఎస్, బీజేపీ విమర్శలను తిప్పికొట్టేలా సోషల్ మీడియా టీంను అప్రమత్తం చేయడంలోనూ రుద్ర సంతోష్ కుమార్ చురుకుగా వ్యవహరించారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రతిష్టాత్మకంగా భావించిన కులగణనను రాష్ట్రంలో విజయవంతం కావడంలో రుద్ర సంతోష్ ప్రత్యేక పాత్ర పోషించారనడంలో సందేహం లేదు. దశాబ్దం తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కులగణనకు శ్రీకారం చుట్టగా.. పార్టీకి.. ప్రభుత్వానికి మధ్య సమన్వయపరిచే బాధ్యతలను రుద్ర సంతోష్ కు అప్పగించారు. తనకు అప్పగించిన బాధ్యతలను దిగ్విజయవంతంగా పూర్తి చేసిన ఆ నేత ఎవరో కాదు.. మన జిల్లాకు చెందిన రుద్ర సంతోష్ కుమార్...ప్రస్తుతం ఏఐసీసీ ఓబీసీ జాతీయ కో ఆర్డినేటర్ గా వ్యవహరిస్తున్నారు.**

అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జనాభాలో అధిక శాతం ఉన్న బీసీలకు రిజర్వేషన్లను పెంచాలనే డిమాండ్ తీసుకువచ్చారు. ఈ మేరకు కామారెడ్డిలో జరిగిన బహిరంగసభలో 42 శాతం బీసీలకు రిజర్వేషన్లను అమలు చేస్తామంటూ డిక్లరేషన్ ను కూడా విడుదల చేశారు. బలహీనవర్గాల అండదండలతో దశాబ్దకాలం అనంతరం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. ఆ వెనువెంటనే లోక్ సభ ఎన్నికలు రావడంతో అవి పూర్తయ్యే వరకు రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో ప్రకటించిన కులగణనను అమలు చేసేందుకు వేచి చూడాల్సి వచ్చింది. రాష్ట్రంలో కులగణనకు తక్షణమే శ్రీకారం చుట్టాలని ప్రభుత్వం ఇందుకోసం 150 కోట్ల రూపాయలను బడ్జెట్ లో కేటాయించారు. అక్టోబర్ 10న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో ప్లానింగ్ శాఖకు కులగణన బాధ్యతలు అప్పగించారు.

## ఆరు నెలల ముందే రుద్ర సంతోష్ నివేదిక

ఏఐసీసీ ఓబీసీ కో ఆర్డినేటర్ రుద్ర సంతోష్ కుమార్ కులగణన సాధ్యాసాధ్యాలపై ఆరు మాసాల ముందే ఏఐసీసీకి నివేదిక సమర్పించారు. కులగణన ఎందుకు చేపట్టాలి.. దీని వల్ల కలిగే లాభాలు ఏంటీ.. బీసీలకు రిజర్వేషన్లు ఎంత వరకు కేటాయించవచ్చు.. సమగ్ర సర్వేను వేగవంతంగా చేయడం వల్ల కలిగే లాభాలు...స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల ఆవశ్యకత వంటి అంశాలపై ఆరు నెలల క్రితమే రుద్ర సంతోష్ ఏఐసీసీ పెద్దలకు ఒక నివేదికను అందజేశారు. రుద్ర సంతోష్ అందించిన నివేదిక ఏఐసీసీ ముఖ్య నేతలను అబ్బురపరిచింది. దీనిపై అధ్యయనం చేసిన బీహార్ కులగణన ప్రక్రియ, గతంలో వివిధ రాష్ట్రాలలో కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ లోని పలుఅంశాలను కూడా ఏఐసిసి పెద్దల దృష్టికి తీసుకెళ్లడంలో సక్సెస్ అయ్యారు.

## రుద్ర సంతోష్ కే సమన్వయ బాధ్యతలు



కులగణనను దేశవ్యాప్తంగా అమలు చేయాలనే డిమాండ్‌ను బలంగా ముందుకు తీసుకువస్తున్న కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం రుద్ర సంతోష్ ఇచ్చిన నివేదికతో సంతృప్తి చెందడంతో పాటు పైలెట్ ప్రాజెక్టుగా తెలంగాణలో చేపడుతున్న ప్రక్రియను విజయవంతం చేయడంలోనూ కీలక బాధ్యతలను అప్పగించింది. ఝార?ండ్ రాష్ట్ర ఎన్నికల ప్రచారంలో భాగంగా జంషెడ్ పూర్ ఇంచార్జి గా ఉన్నరుద్ర సంతోష్ కుమార్ ను హుటాహుటిన ఢిల్లీకి పిలిపించుకొని చర్చించారు. వెంటనే పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు సమాచారం అందించి తెలంగాణలో నవంబర్ 6న జరగబోయే కులగణన సర్వేని కోఆర్డినేట్ చేసే బాధ్యతలు రుద్ర సంతోష్ కుమార్ కి అప్పగించాలని సూచించారు. దీంతో అక్టోబర్ 31న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఏఐసిసి నేత కొప్పుల రాజు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్స్, డిసిసి అధ్యక్షుల తో సమావేశంలో పీసీసీ చీఫ్ పార్టీ అధినాయకత్వం నిర్ణయాన్ని వెల్లడించి పార్టీకి, ప్రభుత్వానికి మధ్య కో ఆర్డినేటర్ గా రుద్ర సంతోష్ కుమార్ పేరుని ప్రకటించారు.

## క్యాడర్ సహకారంతో సమస్యలు కొలిక్కి

పార్టీ నాయకత్వం బాధ్యతలను అప్పగించడంతో రుద్ర సంతోష్ వెంటనే రంగంలోకి దిగారు. కాంగ్రెస్ పార్టీలోని ప్రతి మండల, గ్రామీణ స్థాయి కాంగ్రెస్ కార్యకర్తలను అనుసంధానం చేసేలా గాంధీభవన్ లో కనెక్ట్ సెంటర్ ని ఏర్పాటు చేశారు. కార్యకర్తలతో మాట్లాడి కులగణన సర్వేపై పూర్తి సమాచారం అందించడం... ప్రతి ఇంటిని సర్వే చేసేలా ప్రభుత్వ అధికారులకు – ఎన్యూమరేటర్లకు సహాయం అందించేలా సూచనలు చేయడం మొదలుపెట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సుమారుగా 36,000 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ఈ కులగణన కార్యక్రమంలో భాగస్వాములను చేయగలిగారు. మరోవైపు ప్రభుత్వంలో ఈ ప్రక్రియకు బాధ్యులుగా ఉన్న ప్లానింగ్ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, నోడల్ ఆఫీసర్ అనుదీప్ దూరిశెట్టి తో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ సమాచారం తెలుసుకుంటూ... సర్వేలో పాల్గొనని కుటుంబాలు, గ్రామాల జాబితాను అందించడం ద్వారా సాఫీగా కొనసాగింది. అటు ప్రభుత్వానికి ఇటు కాంగ్రెస్ పార్టీకి వారధిగా రోజుకు 16 గంటలు పనిచేసి సక్రమంగా సర్వేని సమన్వయం చేసుకుంటూ వచ్చారు.


## కుల సంఘాలతో చర్చలు

కులగణనలో అన్ని వర్గాలను భాగస్వామ్యం చేసే రుద్ర సంతోష్ చూపిన చొరవ సత్ఫలితాలనిచ్చింది. సుమారుగా 800 పైచిలుకు బిసి,ఎంబీసీ కులసంఘాలు, 90కి పైగా మైనారిటీ ఆర్గనైజషన్స్ తో చర్చలు జరిపి, మేధావులు, పౌరసంఘాలను పాల్గొనేలా చేసి సానుకూల వాతావరణం ఉండేలా తన వంతు చొరవ తీసుకున్నారు. బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, మెంబర్ల జిల్లాల పర్యటనల ద్వారా వచ్చిన సమాచారం సేకరించి అక్కడ నమోదైన బిసి, ఎంబీసీ కులసంఘాలతో సంప్రదింపులు జరిపి సర్వేలో పాల్గొనేలా ప్రోత్సహించారు. గాంధీభవన్ లో ఏర్పాటు చేసిన కనెక్ట్ సెంటర్ ద్వారా రోజుకు 600కి పైగా వచ్చిన సర్వే సమస్యలను సంబంధిత జిల్లా కలెక్టర్ల దృష్టికి తీసుకువెడుతూ పరిష్కరింపజేశారు.

## డేటా ఎంట్రీపై ప్రత్యేక దృష్టి

కులగణన సర్వే పూర్తయిన తర్వాత సేకరించిన సమాచారాన్ని క్రోడీకరించడమే అతి పెద్ద సవాల్. ఈ నేపథ్యంలో రుద్ర సంతోష్ డేటా ఎంట్రీపై ప్రత్యేక దృష్టి సారించారు. ఏ మాత్రం పొరపాట్లకు తావివ్వకుండా పకడ్బందీ చర్యలు చేపట్టారు. డేటా ఎంట్రీ ట్రైనింగ్ లో కూడా అధికారులతో కలిసి పాల్గొని, ప్రతి జిల్లాలోని డేటా ఎంట్రీ సెంటర్లకు వెళ్లి అక్కడ జరుగుతున్న డేటాఎంట్రీని పరిశీలించి తలెత్తే సమస్యలను జిసిసి సాఫ్ట్ వేర్ కంపెనీ దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించడంలో కీలక పాత్ర పోషించారు.

## కులగణనపై పుస్తకం




బ్రిటిష్ కాలంలో 1931లో జరిగిన కులగణన సర్వే తరువాత సుమారుగా 90 సంవత్సరాల తరువాత తొలిసారిగా తెలంగాణ రాష్ట్రంలో జరిగిన కులగణన సర్వే నిర్వహణలో క్రియాశీల పాత్ర పోషించిన రుద్ర సంతోష్ తన అనుభవాలను ఒక పుస్తకరూపంలో తీసుకువస్తున్నారు. త్వరలోనే ఇంగ్లీష్ భాషలో ది కాస్ట్ సెన్సెస్ క్రానిక్స్ పేరిట ఈ పుస్తకం విడుదల చేయనున్నారు.

## ఎవరీ రుద్ర సంతోష్

- **గంగాధర మండలం ఆచంపల్లి గ్రామానికి చెందిన రుద్ర సంతోష్ కుమార్.**
- **2016లో సోషల్ మీడియా ద్వారా బ్రింగ్ బ్యాక్ కాంగ్రెస్ అనే సోషల్ మీడియా ప్రచారానికి శ్రీకారం చుట్టి కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాజీ మంత్రి గీతా రెడ్డితో కలిసి పని చేశారు. ఆలిండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వివిధ సమస్యలపై పోరాటం చేసి సుమారుగా 700 మంది సభ్యులని చేర్పించారు.**
- **2018లో కాంగ్రెస్ పార్టీ వార్ రూమ్ కోఆర్డినేటర్ గా బాధ్యతలు చేపట్టారు. వృత్తి నిపుణుల సమస్యలపై మేనిఫెస్టో కమిటీకి అందించారు. 2019లో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి గా పనిచేశారు. 2020 లో అల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టి కరోనా సమయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై అలాగే పారిశ్రామిక రంగం సమస్యలపై విస్తృతంగా కార్యక్రమాలు చేపట్టారు.**
- **2022లో రాహుల్ గాంధీతో కలిసి భారత్ జోడో యాత్రలో పాల్గొని ప్రశంసలు పొందారు.**
- **2023 మే నెలలో తెలంగాణలోని 31ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాల గెలుపే లక్ష్యంగా లీడర్ షిప్ డెవలప్ మెంట్ మిషన్ మానిటరింగ్ తో పాటు తెలంగాణ ఇంచార్జి గా వ్యవహరించారు.**
- **2023 ఆగస్టులో కాంగ్రెస్ పార్టీ కనెక్ట్ సెంటర్ గా ఇంచార్జి గా ఒకవైపు ...సెప్టెంబర్ లో ఏఐసిసి వార్ రూమ్ కో-ఇంచార్జి గా మరోవైపు విధులు నిర్వహించారు. అలాగే ఎస్సీ, ఎస్టీ అసెంబ్లీ స్థానాల్లో పార్టీ విజయం కోసం శ్రమించారు. బూత్ మేనేజ్ మెంట్, పోల్ మేనేజ్ మెంట్, ఓటర్ మాపింగ్, బూత్ ఏజెంట్స్, పోలింగ్ ఏజెంట్స్, కౌంటింగ్ ఏజెంట్స్ కి శిక్షణ ఇచ్చారు. కరీంనగర్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీచేసిన ప్రతి అభ్యర్థికి ఎప్పటికప్పుడు ఏఐసిసి వార్ రూమ్ నుండి సూచనలు చేస్తూ వాళ్ళ గెలుపులో కీలకపాత్ర పోషించారు.**
- **2024 లోక్ సభ ఎన్నికల్లో కరీంనగర్ టికెట్టు కోసం చివరి వరకు పోరాడి గట్టిపోటీనిచ్చారు. ప్రస్తుతం ఏఐసీసీ ఓబీసీ కో ఆర్డినేటర్ గా కొనసాగుతున్నారు.**





# దేశ స్థితిగతిని మార్చే బడ్జెట్

- బిజెపి కరీంనగర్ పార్లమెంటు కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు ..
- ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రుల చిత్రపటాలకు పాలభిషేకం..

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ :** కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశ స్థితిగతినే మారుస్తుందని, బడ్జెట్ కేటాయింపులన్నీ వికసిత్ భారత్ లక్ష్యంగానే జరిగాయని , అన్ని వర్గాలకు న్యాయం చేసే విధంగా కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ చారిత్రక బడ్జెట్ ను ప్రవేశపెట్టారని బిజెపి కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు అన్నారు. బడ్జెట్ కేటాయింపులపై హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం బిజెపి కొత్తపల్లి శాఖ ఆధ్వర్యంలో ప్రధాని మోడీ, ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ చిత్రపటాలకు పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు మాట్లాడుతూ బడ్జెట్లో అన్ని వర్గాలకు మేలు చేసే విధంగా కేటాయింపులు జరిగాయన్నారు. బడ్జెట్ కేటాయింపులు ప్రతిపక్షాలకు , కొన్ని వర్గాలకు భయం కలిగించిందని, అమెరికా డీప్ స్టేట్, చైనా,పాకిస్తాన్ సోనియా, రాహుల్,కమ్యూనిస్టులు,మావోయిస్టులు ,అర్బన్ నక్సల్స్, నేరగాళ్లు, మాఫీయా లకు దేశం అంటే ద్వేషం నింపుకున్న ప్రతి ఒక్కరినీ ఈ బడ్జెట్ భయపెట్టిందన్నారు. 1కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు కుంట తిరుపతి,జవాజి రమేష, దుర్గం జగన్ గౌడ్, కోమటిరెడ్డి ఆంజనికుమార్, సోమినేనికర్ణాకర్ , బైరెడ్డివంశీ, ఇల్లందుల ఆనంద్, రంజిత్ గౌడ్, అనిల్, మల్లేశం యువమోర్చా అధ్యక్షులు ప్రశాంత్ లతో పాటు వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

**కరీంనగర్ సౌత్ జోన్ ఆధ్వర్యంలో..**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కరీంనగర్ సౌత్ జోన్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున ప్రధాని మోదీ , కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సౌత్ జోన్ అధ్యక్షురాలు బండారు గాయత్రి దేవి మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాలకు మేలు చేసే విధంగా ఉందని, వికసి త్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయని, దేశాన్ని అభివృద్ధి పథం వైపు పరుగులు పెట్టించే చారిత్రక బడ్జెట్ అని అన్నారు. ముఖ్యంగా రూ. 12లక్షల వరకు ఆదాయపు పన్ను మినహాయింపు గొప్ప శుభవార్త లాంటిదని, కోట్లాదిమంది వేతన జీవులకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఉపశమనం కలిగించే శుభవార్త చెప్పారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర, జిల్లా, బాధ్యులు జోన్ బాధ్యులు నాంపల్లి శ్రీనివాస్, గాజే రమేష్, అడిచర్ల రాజు, నాగసముద్రం ప్రవీణ్ , పురం హరి, పొన్నం మొండన్న, సంతోష్, భాస్కర్, మహేష్, వంశీ, మల్లికార్జున్, కన్నంబ, సతీష్, శ్రవణ్, రవి, వెంకటేష్, విజయ్, సుమంత్, సాయి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## జీతాలు ఇవ్వకుంటే సమ్మె చేస్తాం..

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ :** గత నాలుగు నెలలుగా జీతాలు పెండింగ్ లో ఉన్నాయని కరీంనగర్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి శానిటేషన్, పేసెంట్ కార్, సెక్యూరిటీ గార్డ్ కార్మికులు హైదరాబాద్ లో డి.ఎం.ఈ కి మంగళవారం విన్నవించారు. అనంతరం టియుసిసి జాతీయ కమిటీ సభ్యులు, హాస్పిటల్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు బండారి శేఖర్ మాట్లాడుతూ వైద్యాధికారులు, కాంట్రాక్టర్ నిరక్ష్యం వల్ల కార్మికులకు సకాలంలో జీతాలు రావడం లేదని విమర్శించారు. కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి 542 బెడ్లకు రావాల్సిన బిల్లు కేవలం 332 బెడ్లకు మాత్రమే బిల్లులు ఇస్తున్నారని, దీంతో కార్మికుల జీతాలు ఇవ్వలేకపోతున్నామని అధికారులు, కాంట్రాక్టర్ చెబుతున్నారని వివరించారు. 6నెలలుగా సమస్యను పరిష్కరించకుండా నిర్లక్ష్యంగా వ్యహరిస్తున్నారని, సంక్రాంతి పండుగకు కార్మికులు పస్తులు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటి కిరాయి, కిరాణ సామగ్రి, స్కూల్ ఫీజులు కట్టలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కానీ అధికారులు మాత్రం పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైద్యాధికారులు, కాంట్రాక్టు యాజమాన్యం కార్మికుల పట్ల నిర్లక్ష్యాన్ని వీడి 542 పడకలకు ఆర్థిక శాఖ నుంచి క్లియరెన్స్ ఇప్పించాలని డిమాండ్ చేశారు. లేకపోతే కార్మికులంతా సమ్మె చేపడుతారని తెలిపారు. కార్యక్రమం లో యూనియన్ అధ్యక్షులు పి. అరుణ్, నాయకులు ఎస్. రాజు., ఏ. నరేష్, ఆర్. మల్లయ్య పాల్గొన్నారు.



## కోర్టు కేసులో ఉన్న దర్గా భూమిని అక్రమంగా ఇతరులకు కట్టబెట్టే యత్నం

- దర్గా పరిరక్షణ కమిటీ నేత హాఫీజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రీ యూసఫ్



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ :** నగర శివారులోని తీగల వంతెన వద్ద కోర్టు కేసులో ఉన్న హజరత్ సయ్యద్ షేర్ అలీ బాబా దర్గా భూమిని, కొందరు అక్రమార్కులు కలిసి ఇతరులకు విక్రయించడానికి కుట్రలు చేస్తున్నారని దర్గా పరిరక్షణ కమిటీ నేత హాఫీజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రీ యూసఫ్ ఒక ప్రకటనలో ఆరోపించారు. కోట్ల రూపాయల విలువైన 22 గుంటల దర్గా భూమిని అక్రమంగా ఇతరులకు రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి జరుగుతున్న కుట్రలపై దృష్టి సారించి, తక్షణమే శాఖా పరమైన చర్యలు చేపట్టాలని, ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు, వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేనికీ, జిల్లా కలెక్టర్ ను కోరారు. కేసు ఓ.ఎస్ నెంబర్ 2287/2006, ఓఎస్ నెంబర్ 599/2006, ఓఎస్ నెంబర్ 119/2019 కరీంనగర్ కోర్టు లో, ఓ.ఎస్ నెంబర్ 1335/2012, 1588/2022 ద్వారా వక్ఫ్ ట్రిబ్యునల్ లో ఈదర్గా భూమికి సంబంధించిన ఒక ఎకర రెండున్నర గుంటల భూమిపై కేసులు నడుస్తున్నాయన్నారు. అలుగునూర్ కు చెందిన కొందరు అక్రమార్కులు కలిసి దర్గా కమిటీ మాజీ అధ్యక్షుడు మాజీద్ అలీ మిలాఖాత్ అయి, దర్గా అధ్యక్ష పదవి కోసం ఇటీవల బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరి, అధికార దర్పాన్ని ఉపయోగిస్తూ, స్థానిక ఎమ్మెల్యే పేరును వాడుకుంటూ దర్గా భూమిని ఇతరులకు అక్రమంగా కట్టబెట్టే ప్రయత్నాలు చేయడం సిగ్గుచేటు అన్నారు. దర్గాహ్ భూమి అన్యాక్రాంతం కాకుండా, అక్రమార్కుల చేతిలోకి వెళ్లకుండా స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, వక్ఫ్ అధికారులు చొరవ తీసుకోవాలని కోరారు. షేర్ అలిబాబా దర్గాహ్ ను, దర్గాహ్ భూమిని తాము కలిసికట్టుగా రక్షించుకుంటామని, మజీద్ అలీ ఎన్ని కుట్రలు చేసిన, తమ ప్రాణాలు అడ్డం పెట్టుకొని అడ్డుకొని తీరుతామన్నారు.

## బధిర విద్యార్థులను అభినందించిన కలెక్టర్



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ :** కరీంనగర్ మల్కాపూర్ రోడ్డులోని ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాల విద్యార్థులను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి అభినందించారు. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి నెల మొదటి శనివారం రౌండ్ టేబుల్ ఇండియా స్పోర్ట్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే జాతీయస్థాయి బధిరుల ఆటల పోటీల్లో కరీంనగర్ ప్రభుత్వ బదిరుల ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. వివిధ పోటీల్లో 15 మంది బాలికలు, 22 మంది బాలురు పాల్గొని ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచి 12 బహుమతులు సాధించినట్లు ప్రధానోపాధ్యాయుడు ఉదయ్ కుమార్, ఉపాధ్యాయులు మోహన్ రావు తెలిపారు.

## ఎల్లమ్మ గుడిలో దొంగతనం..



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ :** కరీంనగర్ నగరపాలక సంస్థ దుర్శేడ్ లో గల శ్రీ రేణుక ఎల్లమ్మ గుడి లో సోమవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడ్డారు. ఎల్లమ్మ గుడి తలుపులకు సంబంధిచిన గడియను విరగొట్టి ఎల్లమ్మ విగ్రహం పైన్న పుస్తెలను దొంగత నం చేసినట్లు గౌడ సంఘం సభ్యులు తెలిపారు. పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. దుర్శేడ్ గౌడ సంఘం అధ్యక్షులు దుర్శేడ్ గౌడ సంఘం అధ్యక్షులు బుర్ర భూమయ్య గౌడ్, ఉపాధ్యక్షులు కొయ్యడ సంపత్ గౌడ్, డైరెక్టర్ న్యాలం కనుకయ్య గౌడ్, న్యాలం వీరేయ్య గౌడ్, బుర్ర హరీష్ గౌడ్, కొయ్యడ మారుతీ గౌడ్ పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు..



**చిగురుమామిడి, ఎలగందల్ టైమ్స్ :** కోరిన కోరికలు తీరుస్తూ కొంగు బంగారంగా వెలిగొందుతున్న చిగురుమామిడి గ్రామ శివారులోని శ్రీస్వయంభూ పామ్ బండ పంచముఖ ఆంజనేయ స్వామి వారి దివ్య క్షేత్రం మంగళవారం భక్తులతో కిటకిటలాడింది. శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి ఉమేష్ స్వామి అత్యంత వైభవంగా పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. పెద్ద ఎత్తున హాజరైన భక్తులు భక్తి శ్రద్ధలతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో భక్తులకు పెద్ద ఎత్తున అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ నూతనంగా నిర్మిస్తున్న శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణంలో భక్తులు భాగస్వా మ్యం కావాలని కోరారు. కరీంనగర్, సిద్ధిపేట ,హుస్నా బాద్, హైదరాబాద్, మానకొండూర్, వరంగల్,పెద్దపల్లి సుదూర ప్రాంతాల నుండి భక్తులు తరలివచ్చారు.

# కులగణన చారిత్రాత్మక విజయం

- జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్




**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ :** వేన్నికల హామీ మేరకు బీసీ కుల జన గణన చేపట్టి కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం చారిత్రక విజయం సాధించడంపై హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్కు ధన్యవాదాలు తెలియజేస్తూ మంగళవారం కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, నగర కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నగరంలోని ఇందిరా చౌక్ వద్ద సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ భారత్ జూడో యాత్రలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ రాష్ట్రంలో బీసీ కులగణన చేపడతామని ఇచ్చిన మాట కట్టుబడి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో సమగ్ర కుటుంబ సర్వేను విజయవంతంగా పూర్తి చేసిన అధికార యంత్రంగానికి, ప్రభుత్వానికి బీసీల పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి నివేదికను ప్రవేశపెడుతున్న సందర్భంగా కొంతమంది ప్రతిపక్ష నేతలు చేస్తున్న విమర్శలను తెలంగాణ ప్రజలు పట్టించుకోవడంలేదని, సమగ్ర కుటుంబ సర్వేలో 96% ప్రజలు తమ వివరాలను వెల్లడించడమే ఇందుకు నిదర్శనమన్నారు. ఈ సమావేశంలో కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి ఎండి తాజ్ రహమత్ హుస్సేన్ ముత్యం శంకర్ పురం రాజేశం బొబ్బిలి విక్టర్ ఎస్ ఏ మోసిన్ లింగంపల్లి బాబు హైమద్ అలీ పంజాల స్వామి గౌడ్ రోళ్ల సతీష్ వంగల విద్యాసాగర్ నాగుల సతీష్ సిరిపురం నాగప్రసాద్ మెతుకు కాంతయ్య రామిడి రాజిరెడ్డి నెల్లి నరేష్ రామిడి తిరుపతి మాదాసు శ్రీనివాస్ అజయ్ స్వప్న శ్రీ కుంభాల రాజకుమార్ అనరాసు కుమార్ తోట ఆంజనేయులు కలీం ముల్కలయోన ఆంజనేయులు శ్రీనివాస్ తోట ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## నెరవేరిన ఏళ్లనాటి బీసీల కల

- మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి



**తిమ్మాపూర్, ఎలగందల్ టైమ్స్ :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన కుల గణన, ఎస్సీ వర్గీకరణ నివేదికలపై శాసనసభ ఆమోదించి తీర్మానం చేయడంపై మానకొండూర్ శాసనభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హర్షం వ్యక్తం చేశారు. బీసీలకు ఇది చారిత్రక దినంగా ఈ రోజు నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. కుల గణనకు అసెంబ్లీ ఆమోదం తెలపడం, కేంద్రానికి పంపాలని చేసిన తీర్మానంతో చాలా ఏళ్లుగా ఎదురు చూస్తున్న బీసీ కల నెరవేరిందని ఆయన పేర్కొన్నారు. ఇంతకాలంగా నిర్లక్ష్యానికి గురైన బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించినట్టయిందని ఆయన పేర్కొన్నారు. బీసీ జనాభాకు సంబంధించిన లెక్కలు లేవనే సాకుతో గత ప్రభుత్వాలు ఇంతకాలం బీసీలపై లెక్కలేని తనాన్ని చూపిస్తూ అన్యాయానికి గురి చేస్తూ వచ్చాయని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ విమర్శించారు.ఇంతకాలం గత పాలకుల నిర్లక్ష్యానికి గురైన బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించిన న్యాయం చేసిందని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. కుల గణనను అసెంబ్లీ ఆమోదం తెలపడంతో ఇక చట్టరూపం దాలుస్తుందని, అదే జరిగితే బీసీలు పూర్తి స్థాయిలో న్యాయం జరిగినట్టవుతుందని ఆయన పేర్కొన్నారు. కుల గణన ప్రకారమే బీసీలకు సామాజిక ఆర్థిక, విద్య, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లు పరిశీలన



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ :** మెదక్ నిజామాబాద్ కరీంనగర్ ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో స్ట్రాంగ్ రూమ్, బ్యాలెట్ బాక్స్ ల నిర్వహణ తదితర ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మంగళవారం పరిశీలించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలోని ఇండోర్ స్టేడియంలో స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు కోసం రెవెన్యూ అధికారులకు పలు సూచనలు చేశారు. పోలీస్ బందోబస్తు, బారికేడ్ల ఏర్పాటుపై పోలీసు అధికారులతో చర్చించారు. ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కోసం బ్యాలెట్ బాక్స్ లు ఉపయోగించనున్న నేపథ్యంలో కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ లోని స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరిచిన బ్యాలెట్ బాక్సులను కలెక్టర్ పరిశీలించారు. శుభ్రం చేసి రంగు వేసిన అనంతరం ప్రతి బాక్స్‌ను, లాక్ సిస్టంను క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులకు సూచించారు. అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, డీఆర్వో వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్, ఏఓ సుధాకర్ పాల్గొన్నారు.



## సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ రోజు

- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్..
- సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు
- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ :** కాంగ్రెస్ మాట ఇస్తే మడమ తిప్పదని, ఇచ్చిన మాట ప్రకారం కుల గణన, సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించి, ఆ నివేదికను అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టడం చారిత్రాత్మకమని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. ఈరోజు సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ రోజు అని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం మీడియాతో వెలిచాల రాజేందర్ రావ్ మాట్లాడుతూఅసెంబ్లీ ప్రత్యేక సమావేశంలో భాగంగా ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, ఉపాధి, విద్య, రాజకీయ, కుల సర్వే -2024 నివేదికను ఇవాళ శాసనసభలో సీఎం రేవంత్, మండలిలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రవేశ పెట్టడం హర్షనీయమని పేర్కొన్నారు. 4 ఫిబ్రవరి, 2024 కులగణనకు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. సర్వేలో 3.54 కోట్ల కుటుంబాలు పాల్గొన్నాయని, 75 అంశాల ప్రాతిపదికగా సర్వే జరిగిందని రాష్ట్రవ్యాప్తంగా 1,03,889 ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లతో సర్వే నిర్వహించడం రికార్డు అని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 6 నవంబర్, 2024న ప్రారంభమైన సర్వే 25 డిసెంబర్, 2024 వరకు 50 రోజుల పాటు కొనసాగడం కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుకు గొప్ప నిదర్శనమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు రాజేందర్ రావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కులగణన సమగ్ర సర్వేలో పాల్గొనని కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్ కులగణన పై మాట్లాడే అర్హత లేదని మండిపడ్డారు. సమగ్ర సర్వే వల్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచి పేరు మస్తుండడంతో వారు జీర్ణించుకో లేకపోతున్నారని విమర్శించారు.

## సూర్య నమస్కారాల పోటీ



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ :** స్థానిక కరీంనగర్ లోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ హై స్కూల్ లో రథసప్తమి సందర్భంగా టీటీడీ ఆధ్వర్యంలో సూర్య నమస్కారాల పోటీలు నిర్వహించారు. విద్యార్థులు చాలా ఉత్సాహంతో సూర్య నమస్కారాలు చేశారు. ముంజంపల్లి అశ్విత (1561) ప్రథమ , మానుపటి ప్రియ హర్షిని (1465) ద్వితీయ , బండి శ్రీ రాజ్ (1460) ప్రతిభ చూపారు. బల్మూరి కరుణాకర్ రావు, కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి, సహా కార్యదర్శి కొండ గంగాధర్, సమితి అధ్యక్షులు డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, సమితి కార్యదర్శి ఎలగందుల సత్యనారాయణ, డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, రాపర్తి శ్రీనివాస్, తాటి రాజేశ్వరరావు పాఠశాల ప్రధానా చార్యులు సముద్రాల రాజమౌళి పాల్గొన్నారు.

## కోరా జాన్సన్ ఏఎన్సీ పాఠశాలలో క్యాన్సర్ డే

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ :** నగరంలోని కోరా జాన్సన్ ఏఎన్సీ పాఠశాలలో ప్రపంచ కాన్సర్ వేడుకలు మంగళవారం నిర్వహించారు. విద్యార్థులు క్యాన్సర్ డే ప్రాముఖ్యత, క్యాన్సర్ రావడానికి గల కారణాలు, క్యాన్సర్ నివారించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తించడంపై అవగాహన కల్పించేలా వివిధ నాటికలు, నృత్యాలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా చైర్మన్ మహిపాల్ రెడ్డి డైరెక్టర్లు వర ప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరిక్రిష్ట, వంగల సంతోష్ రెడ్డి గార్లు సరస్వతి అమ్మవారి పటానికి పూల మాల వేసి వసంత పంచమి వేడుకలతో పాటు క్యాన్సర్ వేడుకలను ప్రారంభించారు.క్యాన్సర్ అనే మహమ్మారిని పారద్రోలడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు.



# క్యాన్సర్‌ను తొలిదశలో గుర్తిస్తే నివారించవచ్చు..

- నగరపాలక సంస్థ కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్
- ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ వేడుకలు
- ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ :** క్యాన్సర్ త్వరగా నిర్ధారణ చేస్కోని తగిన చికిత్స తీస్కుంటే ప్రాణ నష్టాన్ని తగ్గించవచ్చని నగరపాలక సంస్థ కమిషనర్ చాహాత్ బాజ్ పాయ్ అన్నారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ నగరపాలక సంస్థ కళాభారతి లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పారిశుధ్య మహిళా కార్మికులకు క్యాన్సర్ అవగాహన, ఉచిత వైద్య శిబిరం జరిగింది. నగరపాలక కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ ముఖ్య అతిథిగా హాజరై డీఎంహెచ్ వో వెంకట రమణ, ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ నరేష్ తో కలిసి క్యాన్సర్ అవగాహన సదస్సు, ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో గైనకాలజిస్టు, ఏథాలజిస్టు, రేడియాలజిస్టు వైద్యులతో పారిశుధ్య మహిళా కార్మికులకు ఉచితంగా 8 రకాల వ్యాధులు, క్యాన్సర్ స్క్రీనింగ్, సూక్ష్మ పోషలోపాలు, మూత్రనాళ ఇన్ ఫెక్షన్‌లు, రుతుస్రావ సమస్యలు, మోనూపాస్ నిర్వహణ, లైంగిక వ్యాదుల నిర్వహణ, శరిర బరువు నిర్వహణ, రొమ్ము, గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్లకు పరిక్షలు చేశారు. అనంతరం మహిళా కార్మీకులకు వివిధ రకాల క్యాన్సర్లపై క్యాన్సర్ స్పెషలిస్ట్ వైద్యులు డాక్టర్ వంశీ చేతన్, డాక్టర్ నయని, డాక్టర్ విజయ్ కుమార్, మరియు డాక్టర్ నరేష్ అవగాహన కల్పించారు. కమిషనర్ చాహాత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాదిని ముందుగా గుర్తిస్తేనే తగిన చికిత్స చేసి నయం చేయడానికి ఆస్కారం ఉంటుందని అన్నారు. జిల్లా వైద్యాధికారి వెంకట రమణ, డీఎంహెచ్ వో డాక్టర్ సుజాత, ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ నరేష్, పిఓ ఎంహెచ్ ఎన్, సనా జవేరియా, ఐఎంఏ ట్రేజరర్ డాక్టర్ విజయ్ కుమార్,డాక్టర్ వంశీ చేతన్, డాక్టర్ నయని, డాక్టర్ తాత్వీకా, డాక్టర్ ఎనుమల శ్రీదేవి, డాక్టర్ ఆడేపు శైలజ, డాక్టర్ జ్యోతి, డాక్టర్ మానస, స్వప్న, విజయలక్ష్మి, తులసి, డాక్టర్ శేష శైలజ, డాక్టర్ రాధిక, తదితరులు పాల్గొన్నారు.



# చెవిలో పువ్వు.. చేతిలో చిప్ప..

- సీపీఎం వినూత్న నిరసన.
- కేంద్ర బడ్జెట్‌లో కరీంనగర్ కు తీవ్ర అన్యాయం
- సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ :** కేంద్రం ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపుల్లో కరీంనగర్ జిల్లాకు తీవ్ర అన్యాయం చేసిందని, కేంద్ర బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు, ఆదానీ, అంబానీలకు అనుకూలంగా ఉందని సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి విమర్శించారు. పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక బడ్జెట్‌కు నిరసనగా సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ చౌరస్తాలో చేతిలో చిప్ప చెవిలో పూలు పెట్టుకొని వినూత్న నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ పేద ప్రజలకు చిప్ప చేతికిచ్చి, చెవిలో పూలు పెట్టిందన్నారు.కేంద్ర బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఉందన్నారు. రైతులకు, కార్మికులతోపాటు పేద ప్రజానీకానికి ఈ బడ్జెట్ వ్యతిరేకంగా ఉందన్నారు. వ్యవసాయ రంగానికి, ఉపాధి హామీ పథకానికి నిధుల కోత విధించారన్నారు. కరీంనగర్ జిల్లాకు తీవ్ర అన్యాయం చేసిన కేంద్రాన్ని గద్దెదించాల న్నారు. తెలంగాణ నుంచి 8 మంది బీజేపీ ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులున్నా తెలంగాణకు చేసిందేమీలేదని, రాష్ట్రానికి ఒక్క రూపాయి తేలేని అసమర్థులన్నారు. ఇక్కడినుంచి ఎన్నికైన బీజేపీ ఎంపీ, బండి సంజయ్ కేంద్రమంత్రిగా ఉన్నప్పటికీ జిల్లాకు నిధులు తీసుకురావడంలో పూర్తిగా విఫలమైనాడన్నారు. తక్షణమే నిధులు తెస్తారా లేక రాజీనామ చేస్తారా ఆలోచించుకోవాల్సిన అవసరముందన్నారు. జిల్లా ప్రయోజనాలకు కట్టుబడి ఉన్నామని గప్పాలు కొట్టే బండి సంజయ్ జిల్లాకు కొన్ని నిధులైనా సాధించ లేనప్పుడు కేంద్ర మంత్రిగా ఉండి ఏం లాభమని ధ్వజమెత్తారు. పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గుడికందుల సత్యం, జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాస్,ఇ.రమేష్, డి.నరేష్ పటేల్, కోనేటి నాగమణి, నాయకులు రాయికంటి శ్రీనివాస్,నవీన్,రఘుపతి, సురేష్,రోహిత్,మహేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యారంగ సమస్యలపై పోరాటం

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు శనిగరపు రజినీకాంత్

విద్యారంగ సమస్యల పరిష్కారానికి సమరశీల పోరాటానికి సిద్ధంగా ఉండాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు శనిగరపు రజినీకాంత్ పిలుపునిచ్చారు. ఎస్ఎఫ్ఐ కరీంనగర్ 18వ జిల్లా మహాసభలు రెండో రోజు ముకుందలాల్ మిశ్రా భవన్ లో మంగళవారం జెండా ఆవిష్కరణ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు శనిగరపు రజినీకాంత్ మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలను పరిష్కరించడం లో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ విడుదల చేయడం లేదుమెస్ కాస్మొటిక్ చార్జీలు విడుదల చేయడం లేదు, మెనూను అమలు చేయడం లేదు.గురుకులాలు సమస్యలను పరిష్కరించడం లేదని మండిపడ్డారు. యూనివర్సిటీ లలో సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులర్ చేయకుండా విద్యార్థుల పై అదనపు భారం మోపోతుంది, ఇటు కార్పొరేట్ కళాశాల లో ఫీజుల దోపిడీని అరికట్టడం లేదన్నారు. కేవలం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలను దోపిడీ చేయడంలో ఉన్న శ్రద్ధ విద్యార్థుల బాధలపై లేదని మండిపడ్డారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు అరవింద్ కార్యదర్శి శ్రీకాంత్ ఉపాధ్యక్షులు అభిలాష్ ,రోహిత్, పూజ, సహాయ కార్యదర్శులు వినయ్, బోగేశ్, శ్రీజ, వివిధ మండలాల డెలిగేట్స్ పాల్గొన్నారు.



# నిరుద్యోగుల పక్షాన పోరాడుతా

- ఎమ్మెల్సీ అభ్యర్థి దేవునూరి రవీందర్



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ :** ఉమ్మడి కరీంనగర్ ,ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్ స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి దేవుని రవీందర్ అన్నారు. మంగళవారం ప్రెస్ క్లబ్లో నిర్వహించిన సమావేశంలో దేవునూరి రవీందర్ మాట్లాడుతూ ఉచితంగా తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ ఉద్యమకారులకు ఉచితంగా న్యాయ సేవలు అందించానన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగుల పక్షాన పోరాడుతూ , నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు సృష్టించడమే లక్ష్యంగా కృషి చేస్తానన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో నిరుద్యోగులకు ఉపాధి కల్పన లక్ష్యంగా ప్రభుత్వంతో పోరాడి ఫ్యాక్టరీలు, ఇతర సంస్థలలో ఏర్పాటు చేసే విధానం కృషి చేస్తానన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ నిరుద్యోగ భృతిని కల్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానన్నారు. ప్రైవేటు విద్యాసంస్థల్లో పేద విద్యార్థులకు చదువుకొని అవకాశం కల్పించే విధానం పోరాడుతానన్నారు. పోటీ పరీక్షల్లో నిరుద్యోగులకు ఉచితంగా దరఖాస్తు చేసుకునే విధానం పోరాడుతానన్నారు. పత్రి ప్రకాష్, ఎగుపతి, బాలరాజు, ప్రేమ్, జహీరుద్దీన్ , గౌస్ ఉద్దీన్ పాల్గొన్నారు.

# ఎఫ్‌డీఐ పెంపు ప్రతిపాదన వెనక్కి తీసుకోవాలి



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ :** ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన బీమా చట్టం సవరణ బిల్లు 2024ను బేషరతుగా వెనక్కి తీసుకోవాలని ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ కరీంనగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి వామన్ రావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇన్సూరెన్స్ రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల శాతాన్ని 74 నుండి 100 శాతానికి పెంచే తిరోగమన దేశ వ్యతిరేక ప్రతిపాదనలు ఉన్న బీమా చట్ట సవరణ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని మంగళవారం స్థానిక ఎల్ఐసి డివిజనల్ కార్యాలయంలో భోజన విరామ సమయంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా డివిజనల్ సంయుక్త కార్యదర్శి బసవేశ్వర్ మాట్లాడుతూ దేశంలో స్థానిక పెట్టుబడులకు కొరత లేనప్పటికీ మన దేశ ఆర్థిక స్వావలంబనను, దేశీయ పొదుపును విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లకు కట్టబెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ చర్యకు ఉపక్రమించిందని విమర్శించారు. కేవలం నమ్మకం మీద ఆధారపడి కొనసాగించే బీమా వ్యాపారంలో లాభాపేక్ష తప్ప పాలసీదారుల సంక్షేమం పట్టని ప్రైవేటు వ్యక్తులు, విదేశీ ఇన్వెస్టర్లను ప్రోత్సహించడం దేశభక్తి ఎలా అవుతుందో చెప్పాలని అడిగారు. ఈ ధర్నా కార్యక్రమంలో డివిజనల్ అధ్యక్షులు ఏ రామ్మోహన్రావు డివిజనల్ నాయకులు శ్రీలత, అనుపమ, డివో యూనిట్ నాయకులు మహేష్ ఆనందం శ్రీదేవి మల్లేశం, బ్రాంచ్ వన్ నాయకులు డి శ్రీనివాస్ విద్యాసాగర్ కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# పారిశుధ్యం ఇంకా మెరుగు పడాలి

- కమిషనర్ చాహాత్ బాజ్ పాయ్



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ :** నగరంలో పారిశుధ్యం ఇంకా మెరుగు పడాలని అధికారులను కమిషనర్ చాహాత్ బాజ్ పాయ్ ఆదేశించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధి లో భాగంగా మంగళవారం రోజు 35, 8 డివిజన్లలో పర్యటించారు. మొదటగా 35 వ డివిజన్ సప్తగిరి కాలనీలోని నగరపాలక సంస్థ వెహికిల్ షెడ్డును సందర్శించారు. పారిశుధ్య వాహనాల కోసం తెప్పించిన ట్రాక్టర్స్, ఆటోస్, ఇతర వాహనాల టైర్లను పరిశీలించారు. పఅనంతరం 8 వ డివిజన్ అలుగునూరులో పర్యటించారు. మొదటగా నగరపాలక సంస్థ వార్డు కార్యాలయాన్ని సందర్శించి పరిశీలించారు. కార్యాలయంలో ఉన్న సౌకర్యాలను పరిశీలించారు. మానేరు వంతెన వద్ద గల అంబేద్కర్ విగ్రహం సమీపంలో డివైడర్ కు ఊడిపోయిన రేయిలింగ్ ను పరిశీలించారు. ఊడిపోయిన రేలింగ్ రిపేర్ చేయించి... డివైడర్‌ను మరమ్మతు చేయాలని ఆదేశించారు. మరో వైపు అలుగునూరు ప్రాంతంలో పలు కాలనీల్లో పర్యటించి... ప్రజల సమస్యలను తనిఖీ చేశారు.కొంత కాలంగా సీసీ రోడ్డులో మంచినీటి పైపులైన్ లీకేజీని తనిఖీ చేశారు. మంచి నీటి సరఫరా విభాగం అధికారులు, సిబ్బందికి సాయంత్రం లోగా లీకేజీని అరికట్టాలని ఆదేశించారు. నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులు, పారిశుధ్య అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందుర్తిలో మండల స్థాయి సైన్స్ టాలెంట్ పరీక్ష..



**చిగురుమామిడి, ఎలగందల్ టైమ్స్ :** చిగురుమామిడి మండలం ఇందుర్తి ఉన్నత పాఠశాలలో మంగళవారం మండల స్థాయి సైన్స్ ప్రతిభ పరీక్షను నిర్వహించారు. గత వారంలో పాఠశాల స్థాయిలో నిర్వహించిన సైన్స్ ప్రతిభ పరీక్షల్లో టాప్ ముగ్గురు విద్యార్థులు హాజరయ్యారు. 11 ఉన్నత పాఠశాలల నుండి 33 మంది విద్యార్థులు నేడు మండల స్థాయి పరీక్షలు పాల్గొన్నారు. ఇందుర్తి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్. జయప్రద ఆన్లైన్ ద్వారా ప్రారంభించారు. ఇందుర్తి సైన్స్ ఉపాధ్యాయుడు ఓదెలు కుమార్ సమక్షంలో పరీక్ష జరిగింది. అంజలి సాత్విక (కేజీబీవీ చిరుమామిడి), సిరివెన్నెల, సిరి, సాత్విక, (మోడల్ స్కూల్), ఐశ్వర్య (ఇందుర్తి), జస్వద (బొమ్మనపల్లి) అరుణ్ (రేకొండ) సంకీర్తన (సుందరగిరి) విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపిక కావడం జరిగినదని తెలిపారు. వివిధ పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయులు సరోజ, మాధవి, ముక్తి ప్రసాద్, రాయమల్లు, శ్రీలత దేవి, చంద్రశేఖర్ ,చంద్రకళ, కమలాకర్, వేణుగోపాల్ ,మున్నాయక్, విజయలక్ష్మి పాల్గొన్నారు.

# హామీల అమలుకు నిధులు కేటాయించాలి

- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి




**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే బడ్జెట్ లో కాంగ్రెస్ పార్టీ విద్యార్థులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఎలక్ట్రిక్ స్కూటీలు ల్యాప్టాప్ లకు ,5లక్షల భరోసా కార్డు పథకాలకు ప్రత్యేక నిధులు కేటాయించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక బద్దం ఎల్లారెడ్డి భవన్ లో నిర్వహించిన సమావేశంలో మణికంఠ రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చే ముందు ఎన్నికల మేనిఫెస్టో లో పెట్టిన 5వ గ్యారెంటీ హామీ 5 లక్షల విద్య భరోసా కార్డు, విద్యార్థులకు ఎలక్ట్రిక్ స్కూటీలు, ల్యాప్టాప్లు, ప్రతి విద్యార్థి ఇంటింటికి ఉచిత ఇంటర్నెట్ వంటి హామీల అమలుకు ఈ బడ్జెట్ లో నిధులు కేటాయించాలని కోరారు.ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టినట్లుగా విద్యారంగానికి 15%పైన నిధులు బడ్జెట్లో కేటాయించాలని, రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిల విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ జూనియర్ కళాశాలు, ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల ముందస్తు అడ్మిషన్లను ఫీజుల దోపిడిని ప్రభుత్వం నియంత్రించాలని, రేవంత్ రెడ్డి విద్యాశాఖ తన వద్ద నేపథ్యంలో విద్యార్థులకు ఇచ్చిన హామీల అమలుకు కృషి చేయాలని మణికంఠ రెడ్డి కోరారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్, నగర కార్యదర్శి మామిడిపల్లి హేమంత్, నగర నాయకులు సందీప్ రెడ్డి, శ్రావణ్,వినయ్, అజయ్, అశోక్, రాజేష్, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలు పరిష్కరించాలి..




**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ :** భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ బీఆర్టీయూ అనుబంధ సంఘమైన కరీంనగర్ మున్సిపల్ కాంట్రాక్ట్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో కరీంనగర్ నగరపాలక సంస్థలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల జనరల్ బాడీ సమావేశం మంగళవారం స్థానిక ప్రెస్ భవనంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగాబీఆర్టీయూ రాష్ట్ర ఇంచార్జ్ కరీంనగర్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షుడు ఎల్ రూప్ సింగ్ హాజరయ్యారు. బీఆర్టీయూ జిల్లా అధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు దావురాజ మల్లయ్య నగరం అధ్యక్షులు గడ్డం సంపత్. ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహించారు. పలు అంశాలపై తీర్మానం చేశారు. అధికారులు పరిష్కరించాలని మొత్తం ఈ సమస్యలు పరిష్కరించకపోతే మార్చి నెలలో నిరవధిక సమ్మెకు వెళ్తామని హెచ్చరించారు. శానిటేషన్ వెహికల్స్ యూనియన్ అధ్యక్షులు పొన్నం లింగయ్య, జిల్లా నాయకులు కత్తెరపాక రాజేందర్ పార్లమెంట్ ఎల్లయ్య మాతంగి లక్ష్మణ్ కోనేటి సమ్మయ్య నగర నాయకులు బొల్లి రాజేష్ మాతంగి స్వామి కాదెచంద్రకళ ఎలగందుల మొండయ్య ఉమ్మడి సునంద దాట్ల పద్మ గాజుల రాజేశ్వరి బోయిని మల్లమ్మ జిల్లాల అనిల్ దాంపల్లి రాజమల్లు పురుషోత్తం శ్రీనివాస్ భద్రకంటి రవీందర్ గూడపు వీరస్వామి పాల్గొన్నారు.

# కుల గణన సర్వే పేరుతో 150 కోట్లు వృథా..

- బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ :** కుల గణన సర్వే పేరుతో కాంగ్రెస్ సర్కస్ 150 కోట్లు వృథాగా ఖర్చుచేసి ఏం సాధించిందని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ ప్రశ్నించారు. మంగళవారం కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ 150 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి కూడా సరైన రిపోర్టును కాంగ్రెస్ సర్కస్ రాబట్టు కోలేకపోయిందని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం చెప్పిన బీసీ లెక్కలకు , నేడు కాంగ్రెస్ చెబుతున్న బీసీ లెక్కలకు తేడా ఉన్నట్టు , దాదాపు 21 లక్షల బీసీలు తగ్గారని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న లేవనెత్తిన ప్రశ్నలకు కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. కులాల సర్వే కోసం 150 కోట్ల ప్రజాధనాన్ని కాంగ్రెస్ వృథా చేసిందని , ముఖ్యంగా అనేక ప్రాంతాల్లో ప్రజలు సర్వేను తిరస్కరించారన్నారు. ప్రధానంగా కుల గణన సర్వే సమయంలో అనుచిత ప్రశ్నల అవసరాన్ని ప్రశ్నిస్తూ ప్రజలు సర్వేలో పాల్గొనడానికి నిరాకరించారన్నారు. ప్రజల దృష్టిని మళ్లించడానికి చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిన రాజకీయ స్టంట్ అని ఆయన ఆరోపించారు.

# ఇండిపెండెంట్ గానే..

- బీఆర్ఎస్ ఆహ్వానానికి దూరం..
- 7న నామినేషన్ దాఖలు...
- భారీ జనసమీకరణకు హరికృష్ణకు కసరత్తు...

(కరీంనగర్, ఎలగందల్ టైమ్స్)
రెండు రోజులుగా రాజకీయాల్లో కలకలం రేపిన కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి ప్రసన్న హరికృష్ణ గౌడ్ మంగళవారం ఉత్కంఠకు తెర దించారు. ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ నుంచి వచ్చిన ఆహ్వానాన్ని తిరస్కరించారు. అన్ని వర్గాల సన్నిహితుల నుంచి అభిప్రాయాల మేరకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇండిపెండెంట్ గానే బరిలో నిలువాలనే నిర్ణయానికి వచ్చారు. ఈ మేరకు తన అనుచరగణానికి ప్రసన్న హరికృష్ణ స్పష్టతనిచ్చారు. ఈ నెల 7న ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయడానికి రంగం సిద్ధం చేసుకుంటున్నారు. జగిత్యాల రోడ్డులోని ఎస్సారార్ కళాశాల నుంచి కలెక్టరేట్ వరకు భారీగా బైక్ ర్యాలీ నిర్వహించేందుకు హరికృష్ణ అభిమానులు సన్నాహాలు చేస్తున్నారు. పెద్ద ఎత్తున గ్రాడ్యుయేట్లను ఈ ర్యాలీలో పాల్గొనేలా చేయాలనే లక్ష్యంతో ఆయన సన్నిహితులు రెండు రోజులుగా కసరత్తు చేస్తున్నారని తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీ నుంచి ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి అభ్యర్థిత్వం ఖరారు కాగా.. బీజేపీ నుంచి అంజిరెడ్డికి అవకాశం దక్కింది. బీఆర్ఎస్ పార్టీ నుంచి పలువురు ఆశిస్తున్నా ఆ పార్టీ అభ్యర్థిని ప్రకటించకపోవడం పలు ఊహాగానాలకు తావిచ్చింది. ఈ క్రమంలో ప్రసన్న హరికృష్ణ తో బీఆర్ఎస్ ముఖ్యనేతలు మంతనాలు జరపడం.. రవీందర్ సింగ్ మనస్తాపం చెందడంతో ఏం జరగనున్న దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొన్నది. అనూహ్యంగా హరికృష్ణ రాజకీయపార్టీలకు దూరంగా ఉండి అన్ని వర్గాల అండదండలతో పోటీలో నిలువాలనే ఆలోచనకు రావడంతో బీఆర్ఎస్ నాయకత్వానికి తన ఆలోచనను చేరవేశారు. ఈ మేరకు అనుచర గణానికి కూడా సమాచారం ఇవ్వడంతో ప్రచార పర్వం వైపు తిరిగి దృష్టి సారించారు.



# రెండో రోజున మూడు నామినేషన్లు..



(కరీంనగర్, ఎలగందల్ టైమ్స్)
కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి రెండో రోజు మంగళవారం మూడు నామినేషన్లు దాఖలయ్యాయి. ఇందులో గ్రాడ్యుయేట్ స్థానానికి రెండు నామినేషన్లు దాఖలు కాగా.. టీచర్స్ స్థానానికి ఒకరు తమ నామినేషన్లు దాఖలు చేశారు. జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఈ నామినేషన్లను స్వీకరించారు. మెదక్ నిజామాబాద్ కరీంనగర్ అదిలాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల ప్రక్రియ మొదలైంది. గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ స్థానానికి.జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం తీగల ధర్మారం గ్రామానికి చెందిన వేముల కరుణాకర్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండలం వెంకటేశ్వర పల్లి గ్రామానికి చెందిన పిడిశెట్టి రాజు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి నామినేషన్ దాఖలు చేశారు. అలాగే ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ స్థానానికి మంచిర్యాల జిల్లా మంచిర్యాల పట్టణానికి చెందిన ఇన్నారెడ్డి తిరుమల్ రెడ్డి నామినేషన్ వేశారు.మంగళవారం నాటితో మొత్తం 8 మంది గ్రాడ్యుయేట్ స్థానానికి, నలుగురు టీచర్ స్థానానికి నామినేషన్ వేశారని అధికారులు వెల్లడించారు. గ్రాడ్యుయేట్, టీచర్ స్థానాలకు కలిపి మొత్తం 12 మంది అభ్యర్థులు 16 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్లస్వీకరణ కార్యక్రమంలో కలెక్టర్ పమేలా సత్పతితో పాటు డిఆర్ఓ వెంకటేశ్వర్లు, పవన్ కుమార్ ఆర్డిఓ కే.మహేశ్వర్, తహసిల్దార్లు పాల్గొన్నారు.

